దళిత హక్కులకు ఐక్య ఉద్యమం

పార్లమెంట్ మార్చ్‌లో సామాజిక, గిరిజన సంఘాల గర్జన

- దాడులపై సంఘటిత పోరుకు : హన్నన్ మొల్లా, జిగ్నేశ్ మెవానీ, నత్తూ ప్రసాద్

మాట్లాడుతున్న హన్నన్ మొల్ల

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో:

దళిత హక్కుల కోసం అన్ని సంఘాలూ సంఘటితంగా ఉద్యమించాలని సామాజిక, ప్రజాస్వామ్య, గిరిజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. లాల్, నీల్ ఐక్యమవ్వా లని.. అప్పుడే దళిత హక్కులను కాపాడుకోగలమని ఉద్ఘాటించారు. కేంద్రంలో దళిత వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ సర్కారును ఇంటికి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయని అభిప్రాయపడ్డారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు పలు సామాజిక, ప్రజాస్వామ్య సంఘాలు, రాజకీయ పార్టీలు సంయుక్తంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా దళిత, గిరిజన, ఆదివాసీలు గురువారం ఆందోళనకు దిగాయి. ఢిల్లీలోని మండీ హౌస్ నుంచి పార్లమెంట్ స్ట్రీట్ వరకు అన్ని సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించాయి. సుమారు 1500 మంది ఈ ర్యాలీలో పాల్గొన్ని మోడీ సర్కారుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

నాలుగున్నరేండ్లలో దళితులపై పెరిగిన దాడులు : హన్నన్ మొల్లా

నాలుగున్నరేండ్ల కాషాయ పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయని ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా విమర్శించారు. 'సేవ్ కాన్స్టిట్యూషన్, సేవ్ దళిత్ రైట్స్' పేరుతో తాము పోరాడుతున్నామని వివరించారు. కాలం చెల్లిన మనుస్మృతిని వ్యతిరేకించే రోజులు వచ్చాయని వివరించారు.

హక్కుల కోసం పోరాడుతున్నవారిపై అక్రమ కేసులు : జిగ్నేశ్

మధ్యప్రదేశ్‌లో తమ హక్కుల కోసం పోరాడుతున్న దళితులపై బీజేపీ సర్కారు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నదని దళిత ఉద్యమ నేత జిగ్నేశ్ మెవానీ ఆందోళన వ్యక్తం చేశారు. మరి కొంతమంది దళిత బిడ్డలను కాల్చివేసిందని గుర్తు చేశారు. బీజేపీ అణచివేతపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అట్టడుగువర్గాలపై బీజేపీ సర్కారు ప్రణాళిక ప్రకారమే దాడి చేస్తుందన్నారు. దళితుల హక్కులను కాలరాసిన మోడీ సర్కారుకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మతోన్మాదమే ఏజెండాగా మోడీ సర్కారు పాలన కొనసాగిస్తుందన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన విధానాల కారణంగా దళితుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. అల్లర్ల పేరుతో అరాచకం సృష్టించే మూకలను శిక్షించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. ఇదే అంశంపై పార్లమెంట్‌లో పోరాడతామని అన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని మోడీ సర్కార్‌ను డిమాండ్ చేశారు.

అక్రమకేసులు ఎత్తివేయాలి : డీఎస్ఎంఎం నాయకులు నత్తూ ప్రసాద్

ఆదివాసీలు, దళితులపై అక్రమంగా మోపిన కేసులను ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే ఎత్తి వేయాలని డీఎస్ఎంఎం నాయకులు నత్తూ ప్రసాద్ డిమాండ్ చేశారు. దళితులపై ప్రభుత్వ జులుం చెల్లదని వెల్లడించారు. ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్ల కోసం సంఘటిత పోరాటం చేస్తామన్నారు. జై జవాన్, జై కిసాన్... జై సంవిధాన్ నినాద స్ఫూర్తితో తాము దళిత హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పారు.

నేడు రైతు, కార్మిక సంఘాల ధర్నా

తప్పుకున్న మూడో జడ్జి

- సీబీఐ తాత్కాలిక డైరెక్టర్ నియామకంపై విచారణ నుంచి..

న్యూఢిల్లీ: సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా మన్నెం నాగేశ్వరరావును నియమించడాన్ని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై విచారణ నుంచి జస్టిస్ ఎన్‌వి రమణ తప్పుకున్నారు. ఈ కేసు విచారణ కోసం ఏర్పాటైన సుప్రీంకోర్టు ధర్మాసనం నుంచి ఇప్పటికే చీఫ్ జస్టిస్ రంజన్‌గొగోయ్, జస్టిస్ ఎకె సిక్రీ తప్పుకున్న విషయం తెలిసిందే. నాగేశ్వరరావు తాను ఒకే రాష్ట్రానికి చెంది నవారమని, అంతేగాక ఆయన కుమార్తె వివాహానికి కూడా తాను హాజరయ్యానని జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. తాను న్యాయవాదిగా పని చేస్తున్నప్పటి నుంచి నాగేశ్వరరావు అల్లుడు తనకు తెలుసునని కూడా జస్టిస్ రమణ తెలిపారు. ఈ కేసును తగిన ధర్మాసనానికి అప్పగించాలని చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్‌కి జస్టిస్ రమణ సూచించారు. ఏదైనా కేసు విచారణలో వ్యక్తిగతంగా తాము ప్రభావితమయ్యే అంశాలున్నాయని గుర్తించినపుడు ఆయా ధర్మాసనాల నుంచి నైతిక బాధ్యతగా న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తప్పుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా నాగేశ్వరరావును నియమించడాన్ని సవాల్ చేస్తూ కామన్‌కాజ్ అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది.

సీబీఐ డైరెక్టర్ నియామకంపై నేడు ఉన్నత కమిటీ భేటీ

సీబీఐ నూతన డైరెక్టర్ నియామకంపై నిర్ణయం తీసుకు నేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఉన్న తస్థాయి కమిటీ ఈ నెల 1న సమా వేశం కానున్నది. ఇదే అంశంపై జనవరి 24న సమా వేశమైన కమిటీ ఏ నిర్ణయ మూ తీసుకోలేదు. ఈ పదవి కోసం అధికారుల రికార్డులను పరిశీలించారు. తుది నిర్ణయం తీసుకోవడానికి మరోసారి సమావేశం కావాలని అదేరోజు(జనవరి 24న) తెలిపారు. ఫిబ్రవరి 1న సాయంత్రం 6 గంటలకు సమావేశం కానున్నట్టు కమిటీలో సభ్యుడైన లోక్‌సభలో కాంగ్రెస్ పక్షంనేత మల్లికార్జునఖర్గే తెలిపారు. ముగ్గురు సభ్యుల కమిటీలో మరో సభ్యుడు చీఫ్ జస్టిస్ రంజన్‌గొగోయ్. గత సమావేశం సందర్భంగా తమ ముందుంచిన జావితాలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల అనుభవం, గత చరిత్ర, వగైరా వివరాలు ఇవ్వాలని ఖర్గే కోరారు. సీబీఐ డైరెక్టర్ పదవి కోసం 1983,1984, 1985 బ్యాచ్ ఐపీఎస్ అధికారుల పేర్లను కమిటీ పరిశీలిస్తున్నది. కమిటీ ముందు 80 పేర్ల వరకూ ఉన్నాయి. వడబోత జాబితాలో 12 పేర్లు ఉన్నట్టు తెలుస్తోంది. వారిలో ఎన్ఐఏ డీజీ వైసీ మోడీ, సీఐఎస్ఎఫ్ చీఫ్ రాజేశ్ రంజన్, బీఎస్ఎఫ్ డీజీ రజనీకాంత్‌మిశ్రా, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రీనామిశ్రా, ముంబయి పోలీస్ కమిషనర్ సుబోధ్ జైస్వాల్ ఉన్నారు.

అలోక్‌వర్మ రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను నిలిపివేసిన కేంద్రం

తనకు అప్పగించిన నూతన బాధ్యతలను స్వీకరించేందుకు నిరాకరించిన సీబీఐ మాజీ డైరెక్టర్ అలోక్‌వర్మపై కేంద్రం చర్యలకు ఉపక్రమించింది. ఆయనకు అందాల్సిన రిటైర్మెంట్ ప్రయోజనాలను నిలిపివేసిన కేంద్రప్రభుత్వం.. ఆయనపై అవసరమైన క్రమశిక్షణా చర్యలను తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నది. ప్రధాని మోడీ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ఎంపిక కమిటీ జనవరి 10న వర్మను సీబీఐ డైరెక్ట ర్ పదవి నుంచి తొలగించింది. ఆ తర్వాత వర్మను అగ్ని మాపక దళం డైరెక్టర్ జనరల్‌గా కేంద్రం బదిలీ చేసింది. దాంతో, నూతన బాధ్యతలు స్వీకరించడం ఇష్టం లేని అలోక్‌వర్మ మరుసటి రోజే తన పదవికి రాజీనామా చేశా రు. పదవీకాలం ఉండగానే విధుల నుంచి వైదొలిగిన అలో క్‌వర్మ రాజీనామాను కేంద్రం తిరస్కరించింది. జనవరి 31న అలోక్‌వర్మ రిటైర్ కానున్నందున ఆ ఒక్కరోజు విధుల్లో చేరాలని ఆయనకు కేంద్రం సూచించింది. కానీ, అలోక్ వర్మ నూతన విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపకపోవడం గమనార్హం. ఈ క్రమంలోనే ఆయన గురువారం నాడు(చివరిరోజు) విధులకు హాజరు కాలేదు.

ఆ జడ్జిపై అవినీతి ఆరోపణలున్నాయ్!

- జస్టిస్ సూర్యకాంత్ ఉద్యోగోన్నతిపై సీజేఐకు ప్రశాంత్ భూషణ్ లేఖ

న్యూఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్‌ను సుప్రీంకోర్టు జడ్జిగా ఉద్యోగోన్నతికి ముందు ఆయనపై విచారణ జరిపించాలని సీజేఐ రంజన్ గొగోయ్‌కు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ లేఖ రాశారు. ఆయనపై అక్రమ ఆస్తుల లావాదేవీలు, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు ఫిర్యాదులున్నాయని భూషణ్ పేర్కొన్నారు. జస్టిస్ సూర్యకాంత్.. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉద్యోగోన్నతి పొందబోతున్నట్టు వార్తలు వెలువడుతున్న విషయం తెలిసిందే. 2017లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఉద్యోగోన్నతిపై అప్పటి సీజేఐ జెఎస్ ఖేహర్‌కు గోయల్ లేఖ రాశారు. సూర్యకాంత్ జడ్జిగా ఎంపికైన తర్వాత అక్రమ ఆస్తులను కూడబెట్టినట్టు ఫిర్యాదులున్నాయని అందులో పేర్కొన్నారు. జనవరి 2018లోనూ ఆయన ఉద్యోగోన్నతిపై జస్టిస్ ఏకే గోయల్ అభ్యంతరం తెలుపుతూ.. ఆయనపై విచారణ జరిపిన తర్వాతే హైకోర్టు సీజేగా ఎంపిక చేయాలని అప్పటి సీజేఐ దీపక్ మిశ్రాకు లేఖ రాశారు. అయితే 2017లో తాను చేసిన విజ్ఞప్తిపై ఎలాంటి సమాధానం రాలేదని 2018 లేఖలో తెలిపారు. 2018 అక్టోబర్‌లో జస్టిస్ సూర్యకాంత్ హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు సీజేగా ఎంపికయ్యారు. కాగా, జస్టిస్ సూర్యకాంత్‌పై విచారణ జరిపిన తర్వాతే సర్వోన్నత న్యాయస్థానానికి ఆయనను ఎంపిక చేయాలని భూషణ్ తన లేఖలో కోరారు.

ఇంజినీరింగ్ కాలేజీల్లో 40వేల సీట్ల కోత!

న్యూఢిల్లీ : ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో 40వేల సీట్లను తొలగించేందుకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ-ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) నిర్ణయించింది. మౌలిక వసతులు, సిబ్బంది కొరతను అధిగమించడంలో ప్రభుత్వ కాలేజీలు విఫలమైన తర్వాత ఏఐసీటీఈ ఈ నిర్ణయానికి వచ్చింది. కాలేజీల్లో వసతులను మెరుగుపర్చడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అందుకే సీట్లను కుదించేందుకు నిర్ణయించినట్టు ఏఐసీటీఈ చైర్మెన్ అనిల్ సహస్రబుద్ధి అన్నారు. బెంగుళూరులో జేవియర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ నిర్వహించిన 'ఎడ్యుకేషన్-టైం టు ట్రాన్స్‌ఫాం' అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తగినంత మంది సిబ్బంది నియామకంలో, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్రాలు విఫలమయ్యాయని ఆయన చెప్పారు. వీటిపై సత్వరమే చర్యలు తీసుకోకుంటే మరిన్ని సీట్లపై కోత విధిస్తామని హెచ్చరించారు. ఎనిమిది రాష్ట్రాలు చర్యలకు ఉపక్రమించాయని, మిగతా రాష్ట్రాలూ చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఇంజినీరింగ్ కోర్సులకు డిమాండ్ తగ్గుతుండటం కూడా సీట్ల కుదింపునకు ఒక కారణమని సమాచారం. ప్రతియేటా దేశవ్యాప్తంగా 10 లక్షల ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులో ఉంటున్నాయి. బీవీఆర్ మోహన్ రెడ్డి కమిటీ సిఫారసుల మేరకు మరో రెండేండ్లు దేశంలో కొత్త ఇంజినీరింగ్ కాలేజీలకు అనుమతి ఇవ్వబోదని ఏఐసీటీఈ ఇది వరకే నిర్ణయించుకుంది.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని ఆజామ్‌గఢ్ జిల్లాలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ దుర్మార్గ చర్యను నిరసిస్తూ స్థానికులు గురువారం పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులు రహదారులను దిగ్బంధించి నిరసన తెలిపారు. అంతేకాక సమీపంలోని పోలీసు ఔట్ పోస్టుపై దాడికి దిగారు. దీంతో అక్కడ అదనపు బలగాలను పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అంబేద్కర్ విగ్రహాన్ని మళ్లీ కొత్తగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించినట్టు ఎస్పీ బబ్లూ కుమార్ వెల్లడించారు.

ఘటనా ప్రాంతంలో రెండు కంపెనీల ఆర్మీ బలగాలను విధుల్లో ఉంచామని, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని మహూల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఆయన చెప్పారు.

'శబరిమల' రివ్యూ పిటిషన్లపై 6న విచారణ

న్యూఢిల్లీ : శబరిమల ఆలయంలోకి అన్ని వయస్కుల మహిళల ప్రవేశానికి అనుమతినిస్తూ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ నెల 6న విచారణ చేయనున్నది. చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టనున్నది. రివ్యూ పిటిషన్లపై జనవరి 22నే విచారించాలని సుప్రీంకోర్టు తొలుత భావించింది. కానీ, ధర్మాసనంలోని సభ్యురాలు జస్టిస్ ఇందూ మల్హోత్రా మెడికల్ లీవ్‌లో ఉండటంతో.. ఈనెల 6కు వాయిదా పడింది. ఇంతకుముందు శబరిమల ఆలయంలోకి 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సున్న మహిళలు ప్రవేశించడానికి అనుమతి లేకపోగా.. ఆ నిబంధనను ఎత్తివేస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం గతేడాది సెప్టెంబర్‌లో కీలక తీర్పునిచ్చింది. కాగా.. ఈ తీర్పునకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనవరి 2న పోలీసు భద్రత నడుమ ఇద్దరు మహిళలు తొలిసారి శబరిమల ఆలయంలోకి ప్రవేశించారు.

హైదరాబాద్ మహానగర నీటి సరఫరా మరియు మురుగు నీటి పారుదల మండలి

చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజినీరింగ్) వారి కార్యాలయం, ట్రాన్స్‌మిషన్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 004.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ - టెండరు ప్రకటన

ఇ-టెండరు నం. & తేది	పని పేరు	రేంజింగ్ (సుమారు)	బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది
E-Tender Notice No. EP 124/ CGM(E)/TC/T1/ O&Dn.VIII/2018-19, తేది: 30-01-2019.	ఓ. & ఎం డివిజన్ నం.53, పటాన్‌చెరు, సబ్-డివిజన్ నం.3, పైపులైన్ సెక్షన్ పరిధిలో హుడా కాలనీ, చందానగర్ వద్ద ఎండబ్ల్యుఎస్ఎస్ ఫేజ్-1 (సి హెచ్. నం.1205) మధ్య జంక్షన్ పని.	రూ: 32.945 లక్షలు	31.01.2019 ఉ॥ 10.30 లకు

టెండరుదారులు సమాచారాన్ని విధిగా 'జిప్' ఫార్మెట్ పై అప్‌లోడ్‌చేయవలసిందిగా కోరబడుచున్నది. తదుపరి వివరాలను www.eprocurement.gov.in పై చూడవచ్చును.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజినీరింగ్),
ట్రాన్స్‌మిషన్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 04.

కస్టమర్ కేర్ సెంటర్- డయల్ 155313

IN THE COURT OF THE HON'BLE JUDGE, FAMILY COURT-CUM-IV ADDL. DISTRICT JUDGE AT ADILABAD
F.C.O.P.No. 73 OF 2018

Between:
1) The Project Director. District Women Child Development Agency,Adilabad office at Near T.S.R.T.C. Bus Depot, Vidyanagar, Adilabad rep. by its Authorized Signatory
2) Sothku Sudharshan S/o Sothku Chandraiah, Age: 58 Years, Occ: Business, R/o. H.No.15-72/1, Vidya nagar, Ward No. 19 Mandamarri, Mancherial, Adilabad
3) Sothku Rathna Janaki W/o Sothku Sudharshan, Age: 49 Years, Occ: House hold, R/o. H.No.15-72/1, Vidya nagar, Ward No. 19 Mandamarri, Mancherial, Adilabad
...Petitioners
And
To whomsoever it may concern
... Respondent

NOTICE

It is to inform to the public in general (to whom so ever it may concerned) that the petitioner No.1 has filed as petition before the Hon'ble Judge, Family Court, Adilabad seeking the relief that the above named petitioners No. 2 & 3 are intending to take the child namely Master Srujan new name Master Sothku Prabhas who is abandoned and who is in the custody of petitioner No. 1 in Adoption through the Court.

That, if anybody in general public having any objection for giving the above named child in adoption to petitioners No.2 & 3 (Sothku Sudharshan & Sothku Rathna Janaki) may appear before this court on 6-02-2019 at 10.30 AM either in person or through Advocate without fail. Otherwise the matter will be decided ex-parte and the above named child will be given in adoption to the petitioner No.2&3.

// BY THE ORDER OF THE COURT //
Sd/-
Kutla Ramesh & K.Srikanth
Advocate's
O/o. District Welfare Officer,
WCD&SC, Adilabad.

ఫారం నం. యుఆర్‌సి.2

చట్టం యొక్క చాప్టర్ 21 యొక్క పార్ట్ 1 క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ప్రకటన ఇచ్చు ప్రచురణ
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1) అనుసరించి)

1. కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2) యొక్క నియమాలననుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, హైదరాబాద్ వద్ద రిజిస్ట్రార్‌కు పదిహేను రోజుల తరవాత కాని ముప్పై రోజులు ముగియుటకు ముందు దరఖాస్తుచేయ ప్రతిపాదించునది ఏమనగా, అస్సెంట్ లీవింగ్ ప్రొడక్ట్స్ ఎల్ఎల్‌పి, ఒక లిమిటెడ్ లియబిలిటీ పార్ట్‌నర్‌షిప్ వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా, కంపెనీల చట్టం 2013 యొక్క చాప్టర్ 21 యొక్క పార్ట్1 క్రింద రిజిస్టరుచేయవచ్చును.
2. కంపెనీ యొక్క ప్రధాన అంశాలు దిగువ విధంగా: పౌడర్స్, క్రీమ్స్, పెర్ఫ్యూమ్స్, ఫ్రాగ్రాన్సెస్, అరోమాటిక్ ఆయిల్స్, సెంట్స్, స్ప్రేయ్స్, సబ్బులు, షాంపూలు, ఫేసియల్ ప్యాక్స్, హెయిర్ ఆయిల్స్, స్కిన్‌కేర్, హెర్ కేర్, బాడీ కేర్ ప్రొడక్ట్స్, వాపొరైజర్స్, డిఫ్యూసెర్స్, రీడ్ డిఫ్యూసెర్స్, అరోమా క్యాండిల్స్, పాట్‌పొరిస్, టాయిలెట్రీస్ మరియు ఇతర హెర్బల్ మరియు వ్యక్తిగత ఆరోగ్యం కొరకు ఆర్గానిక్ ప్రొడక్ట్స్ మరియు ఇతర కంపెనీల కొరకు జాబ్ వర్క్స్‌తో కలిపి హైజీన్ మరియు బ్రాండ్స్ మరియు హార్వెస్ట్ మరియు అభివృద్ధికి అవసరమైన మౌలికసదుపాయాలు కల్పించబడును మరియు వివిధ ఫారెస్ట్ స్పేసిస్ యొక్క మొక్కలు, పెరుగుట, కల్టివేట్ మరియు ప్లాంటేషన్స్ పెంపకం, హెర్బ్స్, అరోమాటిక్ ప్లాంట్స్, ఔషధ మొక్కలు, ప్రొవెన్ యుటిలిటీ యొక్క హార్టికల్చరల్ క్రాప్స్ మరియు ఇతర సంబంధిత చర్యలతో సంప్రదింపుల్లో వ్యాపారం పై చేపట్టుటకు.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క కాపీని ఇ.నం.8-3-677/36, మొదటి అంతస్తు, శ్రీ కృష్ణ దేవరాయ నగర్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500 073, తెలంగాణ వద్దగల ఆఫీసు వద్ద పరిశీలించవచ్చును.
4. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ దరఖాస్తుకు అభ్యంతరాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి, వారి అక్షేపణను వ్రాతపూర్వకంగా దాని రిజిస్టర్డు ఆఫీసు వద్ద కంపెనీకి ఒక కాపీతో, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరువై ఒక రోజుల్లోగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ వ్యవహారాలు (ఐఐసిఎ), ప్లాట్ నం.6,7,8, సెక్టార్ 5, ఐఎంటి మానేసర్, జిల్లా గుర్గాం (హర్యానా), పిన్ కోడ్-122050 వారికి తెలియ జేయవచ్చును.

దరఖాస్తుదారుల పేర్లు
అస్సెంట్ లీవింగ్ ప్రొడక్ట్స్ ఎల్ఎల్‌పి తరఫున
డెజిగ్నేటెడ్ పార్ట్‌నర్స్
1. నాగేశ్వర రావు బొప్పన
2. లత కళ్యాణి గొంగిరెడ్డి

తేది: 30 జనవరి, 2019

రిజిస్టర్డు ఆఫీసు:
ప్లాట్ నం.20, సర్వే నం.12,
4వ అంతస్తు, కొత్తగూడ, కొండాపూర్,
హైదరాబాద్-500 081
CIN: L65910TG1973PLC031293
Ph.: 040 - 7120 4284 | Fax: 040 - 2311 2318 | www.tcifl.in

TCI FINANCE LTD. money matters

డిసెంబర్ 31, 2018తో ముగిసిన త్రైమాసికం/తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని స్టాండలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో)

వివరాలు	త్రైమాసిక ముగింపు 31-12-2018 ఆడిట్‌చేయని	తొమ్మిది నెలల ముగింపు 31-12-2018 ఆడిట్‌చేయని	త్రైమాసిక ముగింపు 31-12-2018 ఆడిట్‌చేయని
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	143	702	276
పన్ను తరువాత సాధారణ కార్యక్రమాల నుండి నికర లాభం/ నష్టం	89	221	46
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (అసాధారణ ఐటెంల తరువాత)	89	221	46
ఈక్విటీ వాటా మూలధనం	1287	1287	1287
రిజర్వులు (గత సం॥ యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వు మినహా)	-	-	-
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు)(రూ. 10/-చొ॥న)			
బేసిక్:	0.69	1.72	0.37
డైల్యూటెడ్:	0.69	1.72	0.37
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత)(రూ. 10/-చొ॥న)			
బేసిక్:	0.69	1.72	0.37
డైల్యూటెడ్:	0.69	1.72	0.37

గమనిక:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు జనవరి 31, 2019న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) డిసెంబర్ 31, 2018న ముగిసిన త్రైమాసికం/తొమ్మిది నెలల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో ఫలితాలు దాఖలుచేయబడినవి. డిసెంబర్ 31, 2018న ముగిసిన త్రైమాసికం/తొమ్మిది నెలల యొక్క పూర్తి ఫార్మెట్ ఇన్వెస్టర్స్ కొరకు www.tcifl.in, www.bseindia.com & www.nseindia.com వద్ద అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరఫున
డి ఆర్ అగర్వాల్
Director (DIN No. 00322861)

ప్రదేశం: హైదరాబాద్
తేది: జనవరి 31, 2019

FORM A - PUBLIC ANNOUNCEMENT
(Under Regulation 6 of the Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Corporate Persons) Regulations, 2016)

FOR THE ATTENTION OF THE CREDITORS OF ABIR INFRASTRUCTURE PRIVATE LIMITED

RELEVANT PARTICULARS

1	Name of corporate debtor	Abir Infrastructure Private Limited
2	Date of incorporation of corporate debtor	16/08/2005
3	Authority under which corporate debtor is incorporated / registered	ROC- Delhi
4	Corporate Identity No. / Limited Liability Identification No. of corporate debtor	U45201DL2005PTC139695
5	Address of the registered office and principal office (if any) of corporate debtor	**Registered Office** :-B-215-216, Somdatt Chamber -1,5, Bhikaji Cama Place New Delhi 110066 |Other : Office No 8-2-577/B Plot No.34, 4th Floor, MASS Heights Road No. 8 Banjara Hills Hyderabad- 500033 TG
6	Insolvency commencement date in respect of corporate debtor	January 30, 2019
7	Estimated date of closure of insolvency resolution process	July 28, 2019
8	Name and registration number of the insolvency professional acting as interim resolution professional	Mr. Alok Kumar Agarwal | Reg. No. IBBI/IPA-001/IP-P00059/2017-2018/10137
9	Address and e-mail of the interim resolution professional, as registered with the Board	Add: 605, Suncity Business Tower, Golf Course Road, Sector 54, Gurgaon, Haryana, 122002 Email: alok@insolvencyservices.in
10	Address and e-mail to be used for correspondence with the interim resolution professional	Add: C-100, Sector -2, Noida Uttar Pradesh 201301 claims to be submitted at abirinfrastructure@ascgroup.in
11	Last date for submission of claims	February 12, 2019
12	Classes of creditors, if any, under clause (b) of sub-section (6A) of section 21, ascertained by the interim resolution professional	NIL
13	Names of Insolvency Professionals identified to act as Authorised Representative of creditors in a class (Three names for each class)	NOT APPLICABLE
14	(a) Relevant Forms and (b) Details of authorized representatives are available at:	a) Relevant Forms: Mentioned at Point 5 below; b) Details of Authorised Representatives – Not Applicable

1. Notice is hereby given that the National Company Law Tribunal has ordered the commencement of a corporate insolvency resolution process of Abir Infrastructure Private Limited on January 30, 2019.
2. The creditors of Abir Infrastructure Private Limited, are hereby called upon to submit their claims with proof on or before February 12, 2019 to the interim resolution professional at the address mentioned against entry No. 10.
3. The financial creditors shall submit their claims with proof by electronic means only. All other creditors may submit the claims with proof in person, by post or by electronic means.
4. A financial creditor belonging to a class, as listed against the entry No. 12, shall indicate its choice of authorised representative from among the three insolvency professionals listed against entry No.13 to act as authorised representative of the class in Form CA. – **NOT APPLICABLE;**
5. The claims may be submitted in their specified forms. Form B – Operational Creditor (Other than Workmen/Employee); Form C – Financial Creditor; Form CA – Deposit Holders; Form D – Workmen/Employee; Form E – Operational Creditor – Representative of Workmen/Employee; and Form F – Other Creditors. Copy of the above Forms can be downloaded from https://ibbi.gov.in/downloadform.html
6. Submission of false or misleading proofs of claim shall attract penalties.

Date: January 31, 2019
Place: Noida

Alok umar Agarwal
Insolvency Professional
IBBI/IPA-001/IP-P00059/2017-2018/10137

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ, సిద్దిపేట జిల్లా

ఫారం -C
నోటిఫికేషన్

(భూ సేకరణ పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం. 21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారం మరియు 10A [illegible])
(రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నం.: 02/335/17 తేది: 28.01.2019
[illegible] ఫైల్ నం.: 01/716/2017 తేది: 01.10.2018
గెజిట్ నెం.: 25/2019 తేది: 28.01.2019

[illegible]

షెడ్యూలు

[illegible]

మొత్తం 8-11

[illegible]

DIPR No. 925/LA/PP/2018-19

SOURCE INDUSTRIES (INDIA) LIMITED
రిజిస్టర్డు ఆఫీస్: ఇ.నం.6-3-/10/20, మొదటి అంతస్తు, దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, బాలాజీ టెంపుల్ దగ్గర, హైదరాబాద్-500082

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 29 మరియు 47ను అనుసరించి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2018తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి సోమవారం, 11 ఫిబ్రవరి, 2019న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును మరియు సదరు సమాచారం కంపెనీ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్‌పై కూడా అందుబాటులో ఉంటుంది.

సం/-
ఎస్. సుధాకర్
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-01-2019

NATURITE AGRO PRODUCTS LIMITED
రిజిస్టర్డు ఆఫీస్: సర్వే నం.711-713, లాలగడి మలక్‌పేట్ (గ్రా), శామీర్‌పేట్, హైదరాబాద్-78

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రెగ్యులేషన్స్), 2015 యొక్క రెగ్యులేషన్ 29 మరియు 47ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2018తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి బుధవారం, 13 ఫిబ్రవరి, 2019న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును మరియు సమాచారం కంపెనీ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్‌పై కూడా అందుబాటులో ఉండును.

సం/-
[illegible]
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-01-2019

RAVILEELA GRANITES LIMITED
CIN : L14102AP1990PLC011909
రిజిస్టర్డు ఆఫీస్: ఇ.నం.6-3-668/10/35, దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1)(a)ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 13.12.2018తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు కంపెనీ యొక్క కార్పొరేట్ ఆఫీస్ వద్ద బుధవారం, 13 ఫిబ్రవరి, 2019న మ.03.30గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.
సదరు నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.ravileelagranites.coపై మరియు బిఎస్ఇ వెబ్‌సైట్ www.bseindia.comపై కూడా అందుబాటులో ఉంటుంది.

For Ravileela Granites Limited
సం/-
(బి. సమంత రెడ్డి)
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-01-2019

CITI PORT FINANCIAL SERVICES LIMITED
రిజిస్టర్డు ఆఫీస్: ఇ.నం.64 & 71(L), 255& 256 (ఎస్) ఫ్లాట్ నం.5బి, 5వ అంతస్తు, డొమైన్ హాబిటాట్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073.

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రెగ్యులేషన్స్), 2015 యొక్క రెగ్యులేషన్ 29 మరియు 47ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడ మేమనగా, 31 డిసెంబర్, 2018తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకు సోమవారం, 11 ఫిబ్రవరి, 2019న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును మరియు సమాచారం కంపెనీ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌పై కూడా అందుబాటులో ఉంటుంది.

సం/-
[illegible]
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-01-2019